# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 19 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 08


## డ్రగ్స్ నియంత్రనే లక్ష్యం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గాజుల రమేష్ (చిన్న) స్పాన్సర్స్‌తో నిర్వహిస్తున్న జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, స్థానిక ఎస్‌ఐ మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న క్రమంలో డ్రగ్స్ వద్దు గ్రౌండ్ ముద్దు అనే కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా ఈ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. యువత మత్తు పదార్థాల విషయంలో పెడదారి పట్టకుండా క్రీడలలో పాల్గొని దేశానికి కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని వారు సూచించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండపు చరణ్ పటేల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, రాజగొల్ల రాజు, అనిల్, వెంగళ శివానందం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆబర్ల కనకమ్మ వెంకటయ్య , పుల్లా భాగ్య లక్ష్మి సుధాకర్, మంద ఎల్లెంద్రా భాస్కర్ ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నిర్వహించారు. నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోలేని వారి కోసం ఒక కంపెనీ తో మాట్లాడను ఇండ్లు మంజూరైన ప్రతి ఒకరు ఇండ్లు కట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు..పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌టిసి బస్సు సర్వీసును
## ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్‌ఆర్




**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని ఎంపేడు గ్రామం నుండి జమ్మికుంట వరకు వయా వావిలాల మీదుగా నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం ఎంపేడు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర రవాణా అధికారులతో మాట్లాడి బస్సు సర్వీసును ప్రారంభం చేశామని, నూతనంగా బస్సు సర్వీస్ ప్రారంభంతో ఎంపేడు,వావిలాల పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుందిని విద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారులకు, ప్రజలకు పట్టణ ప్రాంతలైన జమ్మికుంట,హుజురాబాద్ వెళ్లడం సౌకర్యవంతంగా మారనుందని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా సౌకర్యాల మెరుగుదల ముఖ్యమని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, ఎంపేడు సర్పంచ్ ఇసంపెల్లి హరిక,ఆర్టీసీ హుజురాబాద్ డీఎం,అధికారులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కెటాయించాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ పార్టి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహశిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కెటాయించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కెటాయించాలన్నారు. లేదంటే సీపీఐ మండల పార్టి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఆ భూములను, ఇండ్లను కెటాయించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్, సీనియర్ నాయకులు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ మల్లయ్య, నాయకులు నూర్సిస, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాష, ప్రభాకర్, రవి, రాములు, ఎల్లయ్య, బిక్షపతి, రాజు, యశోద, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వినియోగ నివారణపై చర్యలు



**ప్రజాపక్షం/జనగామ:** రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వినియోగ నివారణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వినియోగ నివారణ మీద తీసుకున్న చర్యలపై సంబందిత అధకారులతో జిల్లా అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక శాఖకు సంబంధించింది కాదని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. అవసరమైన చోట బారికేట్లు ఏర్పాటుతో పాటు స్ట్రీట్ లైట్లు వెలిగే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుంతలు, పడ్డ రోడ్లను సత్వరమే మరమ్మత్తు చేయాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రయాణికులకు కనిపించే విధంగా పెద్ద సైజ్‌లో బోర్డులు అమర్చాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేయడం అందరి బాధ్యత అన్నారు. గ్రామాల్లోనూ అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాను మాదర ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరు బాగస్వాములు కావాలన్నారు. డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థి దశలోనే వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ, పోలీస్ శాఖ, నేషన్ హైవే, ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

## శివాజీ జయంతి ర్యాలీకి సర్వపక్ష ఆహ్వానం

**ప్రజాపక్షం/నెక్కొండ:** స్వాభిమానం, ధైర్యం, దేశ భక్తికి ప్రతీకగా నిలిచిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం 9గంటలకు నెక్కొండలో ఘనంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ర్యాలీ చల్లా గౌడమ్స్ నుండి ప్రారంభమై పట్టణ ప్రధాన వీధుల మీదుగా కొనసాగనుంది. రాజకీయ పార్టీలు, కులం, మతం అనే బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా అన్ని రాజకీయ పక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. శివాజీ మహారాజ్ ఆత్మగౌరవం, పరిపాలనా నైపుణ్యం, దేశభక్తి వంటి ఆదర్శాలను యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని, సమాజంలో ఐక్యతను పెంపొందించుకోవాలని ఈ జయంతి వేడుకల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అందరూ పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## నెక్కొండలో నేషనల్ మిషన్ ఫర్ నాచురల్ ఫార్మింగ్‌పై అవగాహన

**ప్రజాపక్షం/నెక్కొండ:** నేషనల్ మిషన్ ఫర్ నాచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ మండలంలోని వెంకటనాయక్ తండా, రెడ్లవాడ రక్మి తండా గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఏ నాగరాజు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం అనేది రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా సహజసిద్ధమైన ఎరువులు, పశువుల ఎరువు, వర్మి కంపోస్ట్ వంటి వనరులను ఉపయోగించి చేసే పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతి అని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం, జీవ వైవిధ్యం కాపాడబడటంతో పాటు, విషరహిత ఆహారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. రైతులకు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారీ విధానం, వివిధ పంటల్లో వాటి వినియోగం, పాస్ఫోబ్యాక్టీరియా ప్రయోజనాలు వంటి అంశాలను వివరించారు. అలాగే పంట మార్పిడి, సహజ ఎరువుల వినియోగం, వేప నూనె వంటి ప్రకృతి సిద్ధ పీడపీడ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల నేల సారవంతం పెరుగుతుందని, భూగర్భ జలాలు కలుషితం కాకుండా కాపాడబడతాయని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధ్యమవుతాయని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన కృషి సఖిలు భూక్యా మంజుల, బాదావత్ వెన్నెల, ధరావత్ లలిత, శ్యామల, ఘన, ద్రవ జీవామృత తయారీ విధానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకటనాయక్ తండా సర్పంచ్ ధరావత్ మాలు, ఉప సర్పంచ్ సుమన్, రవి, లక్ష్మిపతి, గంగాధర్, ఏఈవో ఎస్ రాజీవ్ లోచన్, రాజేష్, పాల్గొన్నారు.

## దళిత మహిళా కౌన్సిలర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ప్రజా ప్రతినిధులు, అధికారుల ముందే కాంగ్రెస పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు మహిళా కౌన్సిలర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తాజా మాజీ జెడ్పీటీసీ ముద్దసాని పద్మజారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని తీవ్రంగా విమర్శించారు. అధికారులు, పోలీసులు చూస్తుండగానే వారి కళ్ల ఎదుటే దళిత మహిళా కౌన్సిలర్‌పై దాడి చేసిన వారిని కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## త్రిశక్తి పీఠాన్ని కూలిస్తే ఊరుకునేది లేదు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని గోపాలస్వామి గుడి సమీపంలో ఉన్న త్రిశక్తి పీఠం గుడికి నోటీసులు వచ్చిన సందర్భంగా గుడి కూల్చి వేస్తున్నారని అనుకొని కాంగ్రెస్ బిజెపి విశ్వ హిందూ పరిషత్ ఇతర సేవా సమితి త్రిశక్తి పీఠం గుడికి చేరుకొని బుధవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎంఎల్‌సి బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ తన డివిజన్ పరిధిలో ఉన్న త్రిశక్తి పీఠం ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. దీని వెనుక ఎవరు ఉన్నారని అమ్మవారి శక్తి పీఠం జోలికి రాకూడదని తన తాత ముత్తాతల నుండి ఇక్కడ అమ్మవారు స్వయంభుగా వెలిశారని తాత ముత్తాతల నుండి అమ్మవారిని కొలుస్తున్నారని ఇక్కడ త్రిశక్తి పీఠంకున్న ప్రత్యేక ఎక్కడ లేదని జోలికి ఎవరు రావద్దని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ వారు కూడా పాల్గొని నిరసన తెలిపారు. త్రిశక్తి పీఠం గుడి కూల్చివేత కాంగ్రెస్ బిజెపి విశ్వహిందూ పరిషత్ సేవా సమితి, ఇతర వివిధ పార్టీలు సేవా సంస్థలు అందరూ పాల్గొని పెద్దయెత్తున నిరసన కార్యక్రమాలు చేపడతారని తెలిపారు.

**గుడిని కూల్చివేయడం లేదు....**

**దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామల సునీత:** త్రిశక్తి పీఠం గుడి కూల్చివేతపై విషయం తెలుసుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామల సునీత త్రిశక్తి పీఠం దేవాలయానికి చేరుకొని జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని త్రిశక్తి పీఠం గుడి కూల్చివేత జరగదని గుడి పక్కన ఉన్న షాపు యజమానులను పిలిచి నోటీసులు ఇవ్వడానికి గల కారణాలు అడిగి తెలుసుకొని తమకు షాపు ముందు ఉన్నందున తమకు బాగా ఇబ్బంది కలుగుతుందని కావున దారి అవసరమున్నందున కోరినట్లు తెలిపారు. కానీ డిప్యూటీ కమిషనర్ సునీత యజమానులతో, ఆలయ పూజారి అనిల్ కుమార్ ఇతర ముఖ్య నాయకులతో మాట్లాడి తాము దేవాలయం జోలికి పోమని త్రిశక్తి పీఠం గుడి కూల్చివేత జరగట్లేదని తమకు ఎటువంటి సంబంధం లేదని మీరు భయభ్రాంతులకు గురికావదని తెలిపారు. షాప్ యజమానులతో మాట్లాడి తమకు వెళ్లే విధంగా దారి ఉన్నందున గుడి ఆవరణ గుడి కూల్చివేత జరగట్లేదని ఈ సందర్భంగా తెలిపారు.

## చైర్మన్‌గా ఎన్నికైన పెండెం లక్ష్మీ రామానంద్‌కు సన్మానం



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన పెండెం లక్ష్మీ రామానంద్‌ను కస్తూరిబాయి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ గా ఎంపికైన సందర్భంలో పెండెం లక్ష్మీ రామానంద్‌ని కస్తూరిబాయ్ మహిళా మండలి కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా మండల అధ్యక్షురాలు గుర్రపు అరుణ మాట్లాడుతూ మున్సిపల్ ప్రథమ పౌరురాలుగా ఒక మహిళకు అవకాశం రావడం గొప్ప విషయమని కొనియాడారు. పట్టణ అభివృద్ధిలో మహిళా అభివృద్ధిలో భాగస్వాములై ఉత్తమ మున్సిపల్ గా తీర్చిదిద్దాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ, ప్రధాన కార్యదర్శి నల్ల భారతి, కోశాధికారి గుడిపూడి అరుణ, ఉపాధ్యక్షులు గన్నోజు విజయప్రద, కొయ్యడి సరళ, సలహాదారులు నాంపల్లి విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులు వేములపల్లి ఉమాదేవి, ఉగ్గిడి శ్యామల, నల్లా తేజమ్మ, బత్తిని శిరీష, గన్నోజు కవిత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపట్నం పూజా కార్యక్రమానికి భక్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని పనికర, గొల్లపల్లి, చంద్రుగొండ గ్రామ పరిధిలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద ఫిబ్రవరి 18, 2026న ఉదయం 10గంటలకు పెద్ద పట్నం పూజా కార్యక్రమం అలాగే బోనాల చెల్లింపులు ఘనంగా నిర్వహించనున్నట్లు యాదవులు తెలిపారు. పనికర, చంద్రుగొండ, గొల్లపల్లి గ్రామాల పెద్దల సహకారంతో జాతర వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఒగ్గు కళాకారుల బృందం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగనుంది. ఆయా గ్రామస్తుల సమిష్టి కృషితో జాతర విజయవంతం కావాలని యాదవులు ఆకాంక్షించారు.

## గౌడ్‌లు రాజకీయంగా ఎదగాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి తో రాజకీయంగాఎదగాలని గౌడ జన హక్కుల పోరాటసమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్‌ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని కంఠ మహేశ్వరుని ఆలయం ఆవరణలో వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటిలో ఇటీవల నూతనంగా కౌన్సిలర్ లుగా ఎన్నికైన వేముల సంధ్య సాంబయ్య గౌడ్, జూలూరి రోజా రాణి, దొమ్మటి రమ్య సంతోష్ గౌడ్‌లకు బుధవారం శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మూడు దశబ్దాల క్రితమే సామాన్య గీత కార్మికుల కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 12 కోటలను జయించి గోల్కొండ కోట పరిపాలన చేసిన చక్రవర్తిగా కీర్తి గడించారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన రాజకీయంగా వెనుకబడి పోతున్నామని, గౌడ కులస్తులు ఐక్యతగా ఉండి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలమల్లు గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, తాళ్లపెల్లి చంద్ర మౌళి గౌడ్, జూలూరి మనీష్ గౌడ్, కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, మర్ల గణేష్ గౌడ్, జనగాం మల్లికార్జున్ గౌడ్, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, వేముల ఐలు సమ్మయ్య గౌడ్, నాగెల్లి సారంగం గౌడ్, గండి నర్సయ్య గౌడ్, నాతి సదానందం గౌడ్, గాడెగోని బాబు గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, తాళ్లపెల్లి కృష్ణ గౌడ్, ఊద్గుల శ్రీనివాస్ గౌడ్, గండి రాము గౌడ్, బూర వేణు గౌడ్, వేముల కృష్ణ గౌడ్, తాబేటి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు రెండు క్వింటాళ్ల మన సనాతన హిందూ సేవా సమితి చేయూత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మన సనాతన హిందూ సేవా సమితి 161వ సేవా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి గోశాలలో ఉన్న గోమాలతకు 2 నెలలకు సరిపడా గ్రాసం దాన, మక్క, పెసరు, కంది మొత్తం రెండు క్వింటాళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, పేర్ల భరత్, గూడెల్లి రంజిత్, జంగా రాకేష్, గూడెల్లి ప్రభాకర్, కొప్పు రవి, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయ ఇటీవల 19వార్డు కౌన్సిలర్‌గా ఎలకంటి విజయ్‌కుమార్ ఎన్నిక కాగా నాయిబ్రహ్మణ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలకంటి విజయ్‌కుమార్‌ను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షులు గొలనకొండ రవీందర్, గౌరవ అధ్యక్షులు బైరి రంగయ్య, ఉపాధ్యక్షులు వల్లాజి సురేష్ జిల్లెల్ల శ్రీనివాస్, సూత్రపు సాంబయ్య, ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల రవీందర్, కోశాధికారి ఎర్ర ప్రభాకర్ ముఖ్య సలహాదారులు మద్ది కుంట్ల యాదగిరి, చల్ల సోమనర్సయ్య, మొగిలిచర్ల దయాకర్, కార్యవర్గం సూత్రపు సుధాకర్, బైరి కృష్ణ, మురహరి మల్లయ్య, శ్రీరాముల ఏకాంబ్రం, కందికొండ సంతోష్, దడిగెల రవి, మొగిలిచర్ల రాజు, మల్లాజీ రమేష్, మోహన్, ఎలకంటి మారుతి, సదానందం, వంశీకృష్ణ యాసాల రాజు, మొగిలిచర్ల నర్సయ్య, రాజానంద్, మల్లాజి బిక్షపతి, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నర్సంపేట:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినకారణజన్ముడు, సాధించిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన గొప్ప నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72 జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో కేసీఆర్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. నా రాష్ట్రం నాకు ముఖ్యం, నా ప్రాణం తెలంగాణ, తెలంగాణకు నీళ్లు రావాలి, నా ప్రజలు బాగుపడాలి.. దాన్ని నేను కళ్లారా చూసి సంతోషపడాలి అన్నదే ఆయన లక్ష్యమని, అదే స్ఫూర్తి, పట్టుదలతో ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారన్నారు. తెలంగాణను అభివృద్ధిపథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణానికి చెందిన వరంగల్ టిఎస్ ఎస్పీ 4వ బెటాలియన్ మామునూర్ 1990 బ్యాచ్ కి చెందిన గడ్డం ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. టిఎస్ ఎస్పీ మామునూరు బెటాలియన్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. బుధవారం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దశరథం, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ప్రభాకర్ భార్య ఉమ,కూతురు అమూల్యకు రూ.1,19500 ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో వీరారెడ్డి, మధు, వెల్ఫర్ గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, కోటేశ్వరరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/తరిగొప్పుల: దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇరుమల్ల బాపురాజు కుటుంబానికి బొంతగట్టు నాగారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యం జుంలాల్ నాయక్, నాయకులు కుమార్, సుధాకర్, సంపత్, యాదగిరి, రవిగౌడ్, కృష్ణ, రాకేష్, సతీష్, కుమార్, ఎల్లయ్య, రాజు, సంపత్, హరీష్, రాజు, రాజయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సోమన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/పాలకుర్తి: నియోజకవర్గ పరిధిలోని తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో ఇటీవల విజయం సాధించిన నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు పోటీ చేసిన అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డిలు మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## తీరు మారని దేవదాయ శాఖ

ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) : ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో ఘనంగా ఉత్సవాలు జరుపుతారని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలే కాకుండా కరీంనగర్ ఖమ్మం జిల్లాల నుండి ఎంతో ఆసక్తితో రామప్పకు భక్తులు భారీగా తరలివస్తారు. అందుకు తగ్గట్టుగానే పార్కింగ్, మంచినీటి, పారిశుద్ధ్యం, వైద్యం, రవాణా, తదితర సంబంధిత శాఖలన్నీ ఏర్పాట్లు చేస్తారు. కానీ దేవదాయ శాఖ మాత్రం మేమింతే, మేము మారం అన్న రీతిలోనే కొనసాగుతున్నారు. తెలుగు రాష్ట్రాలలోనే ఏకైక యునెస్కో గుర్తింపు పొందిన శైవ క్షేత్రం రామప్ప దేవాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమాలే ఇందుకు నిదర్శనం. సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, దానికి ఏర్పాటుచేసిన స్టేజి (కళాతోరణం) అక్కడికి వచ్చిన కళాకారులను, భక్తులను విస్మయానికి గురిచేసింది. వరంగల్ కు చెందిన విద్యారణ్య ప్రభుత్వ నృత్య కళాశాల ఆధ్వర్యంలో శాతరాజు నవ్యజ పేరని బృందం 12 మంది నృత్య కళాకారులతో పేరని శివతాండవం, పేరని లాస్యం, కూచిపూడి నృత్యం, తదితర కళా ప్రదర్శన అద్భుతం అనేలా భక్తులను ఆకట్టుకున్నాయి. కానీ స్టేజి అలంకరణలో కనీస అలంకరణ లేకుండా నాలుగు గుంజలు, నాలుగు బల్లలు వేసి స్టేజి వేశారు. జాతర రెండు రోజుల ముందు మంత్రి సీతక్క మరియు జిల్లా కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష చేసి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అందుకు తగ్గట్టుగా సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని దేవదాయశాఖ అధికారులను ఆదేశించినప్పటికీ పెడచెవిన పెట్టడం వారి అశ్రద్ధకు నిదర్శనం.

## ఎంపిడిఓను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మేనక ఫౌండేలెని బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోని నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పనుల విషయాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి, మండల మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం, నాయకులు హనుమంతు, సీనియర్ నాయకులు కృష్ణ, యాదగిరి, మహేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలంటే జఫర్‌గఢ్ మండల యూత్ ఆధ్వర్యంలో వరంగల్ మేనేజర్ అర్పితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## 28న మాడల్ రాకెట్ లాంచింగ్ ప్రారంభం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఈనెల 28వ తేదీన నేషనల్ సైన్స్ డే సందర్భంగా యువ శాస్త్రవేత్త తన మేనల్లుడు భూపతి శశాంక్ ఆధ్వర్యంలో కుడా, ఎన్ఐటీ సహకారంతో "రుద్రమ" మోడల్ రాకెట్ లాంచింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ తెలిపారు.సాయంత్రం 5 గంటలకు హైగ్రీవాచారి కాంపౌండ్ నుండి "రుద్రమ" మోడల్ రాకెట్ ప్రయోగం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కాళోజీ కళాక్షేత్రంలో ఇస్రో శాస్త్రవేత్తలచే అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే వరంగల్ జిల్లా పాఠశాలలకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి ప్రత్యేక ప్రొసీడింగ్స్ జారీ అయినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి 27వ తేదీ వరకు వరంగల్ భద్రకాళి ట్యాంక్ బండ్ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సూర్యునికి సంబంధించిన విశేషాలు, రాత్రి ఆరు నుండి తొమ్మిది వరకు స్టార్ గేజింగ్ కార్యక్రమానికి ఆసక్తి గల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో రావచ్చునని,దూర ప్రాంతాల పాఠశాలల నుండి విద్యార్థులను తీసుకువచ్చే సందర్భంలో సంబంధిత ఉపాధ్యాయులు, తగిన జాగ్రత్తలు తీసుకొని పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీనివాస్ కోరారు.శాస్త్ర సాంకేతిక రంగంలో మన యువత ప్రతిభను ప్రోత్సహించే ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమానికి జరుగుతున్న పరిణామాలను విస్తృత ప్రచారం అందించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు."శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తి పెరిగితేనే దేశ ప్రగతి సాధ్యం. మన పిల్లల్లో ఉన్న శక్తిని గుర్తించి ప్రోత్సహించడం మనందరి బాధ్యత" అని నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## దళిత మహిళ కౌన్సిలర్ హక్కులకు భంగం కలిగించిన వారిని శిక్షించాలి




ప్రజాపక్షం/జనగామ: దళిత మహిళ 8వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల మంజుల హక్కులకు భంగం కలిగించి, చేయి పట్టి లాగిన కాంగ్రెస్ కౌన్సిరల్ చెంచారపు కరుణాకర్‌రెడ్డి, స్వతంత్ర కౌన్సిలర్ మారబోయిన పాండుపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని దళిత కౌన్సిలర్లు ఉడుగుల కిష్టయ్య, పానుగంటి సువార్త, సజ్జ ప్రసాద్‌తో పాటు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. దళిత మహిళా కౌన్సిలర్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా చేయి ఎత్తకుండా అడ్డుకోవడం సరియైంది కాదన్నారు. అమే హక్కులకు భంగం కలిగించడమే కాకుండా దళిత మహిళా కౌన్సిలర్ అని చూడకుండా దాడి చేశారన్నారు. కాంగ్రెస్ గుండాగిరి చూపించుకొని ప్రజాప్రతినిధులను సైతం బెదిరింపులకు గురిచేయడం సరియైంది కాదన్నారు. వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పసుల ఎబెల్, గద్దల నర్సింగరావు, జేరిపోతుల కుమార్, ఉడుగుల సాగర్, రాజు, తిప్పారపు విజయ్‌కుమార్, కన్నారపు పరశురాములు, తాళ్లపల్లి సురేష్, సిద్దులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన



ప్రజాపక్షం/నెక్కొండః మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం నెక్కొండ మండలంలో ప్రారంభమయ్యింది. పాఠశాల స్థాయిలో ప్రతి సబ్జెక్టుకు కేటాయించిన 20 మార్కులు ఇంటర్నల్ మూల్యాంకనంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విషయ నిపుణుల బృందం బుధవారం పలు ఉన్నత పాఠశాలలను సందర్శించింది. పెద్దకొరుపోలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్ర వెంకటేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో విషయ నిపుణులు బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, కె శ్రీధర్ సభ్యులుగా ఉన్న బృందం మండలంలోని రెడ్లవాడ జడ్పీ ఉన్నత పాఠశాల, రెడ్లవాడ ఆర్‌డిఎఫ్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు కేటాయించిన ఇంటర్నల్ మార్కుల్ నమోదును పరిశీలించింది. మార్కుల కేటాయింపులో పారదర్శకత, నియమ నిబంధనల అనుసరణపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లవాడ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సురేష్, ఆర్‌డిఎఫ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చేరాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వార్షిక పరీక్షల ముందు ఇంటర్నల్ మార్కుల సమీక్ష జరగడం ద్వారా విద్యార్థులకు న్యాయమైన మూల్యాంకనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి




ప్రజాపక్షం/హనుమకొండ : వివిధ సర్టిఫికెట్స్ కోసం వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, ఆర్ ఐలు, జిపిఓలతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ముందుగా ఈడీఎం శ్రీధర్ మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ అప్లికేషన్‌పై జిపిఓలు, ఆర్ఐలకు అవగాహన కల్పించారు. ఆ తదుపరి మీసేవ పెండింగ్ , భూభారతి , రెవెన్యూ సదస్సుల అప్లికేషన్స్, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ అప్లికేషన్స్ సంబంధిత వాటి యొక్క తాజా పెండింగ్/స్థితి పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ త్వరితగతిన సర్టిఫికెట్స్ ను జారీ చేయాలని, గడువు దాటకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశములో డీఆర్వో వై. వి. గణేష్, తహశీల్దార్ లు,నాయబ్ తహశీల్దార్ లు, గిర్దావర్లు, ,అన్ని మండలాల గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.10వేల జరిమానా

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన పైండ్ల అంజయ్య డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడగా బుధవారం జనగామ కోర్టు యందు హాజరు పరుచగా మెజిస్ట్రేట్ రూ.10వేల జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడుపకూడదని హెచ్చరించారు.

## డిటిఆర్‌ను ప్రారంభించిన సర్పంచ్

ప్రజాపక్షం/రాయపర్తి: పాలకుర్తి నియోజకవర్గ ఎంఎల్ఏ మామిడాల యశ్విని రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని బాలు నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని శివరాం తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన డిటిఆర్‌ను విద్యుత్ అధికారులతో కలిసి గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు గుగులోతు యాకూబ్, సురేందర్, భూక్య యాకూబ్, రమేష్, సోమ్లా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టీషర్టుల అందజేత

ప్రజాపక్షం /సంగెం: మండల కేంద్రంలో బుధవారం దివంగత పేర్ల ఐలమ్మ జ్ఞాపకార్థం డప్పు కళాకారుల బృందానికి టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత రమేష్, కోడూరు సదయ్య, శరత్ బాబు పాల్గొని కళాకారులకు టీషర్టులను అందజేశారు.

## విద్యుత్ సరఫరా ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్: ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయం నుండి డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్ రేపటి నుండి ప్రారంభమయ్యే రంజాన్ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ పరిధిలోని 17 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్లు (ఎస్ఈలు), డివిజనల్ ఇంజనీర్లు (డీఈలు) ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్ మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ఉన్న మసీదులు, ఈద్గాలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంజాన్ మాసం మొత్తం ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు మసీదులు, ఈద్గాలను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతతో నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌లో సిఈ లు రాజు చౌహాన్, అశోక్, జియంలు పాల్గొన్నారు.

## ఆలీంపూర్ హైవేపై బారికేడ్ల ఏర్పాటు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రోడ్డు ప్రమాదాలతో వణికిపోతున్న ఆలీంపూర్ గ్రామం వద్ద వాహనాల వేగానికి చెక్ పడింది. గ్రామ సర్పంచ్ పోకాల నాగలక్ష్మి ఆధ్వర్యంలో బచ్చన్నపేట ఎస్ఐ ఎస్‌కే హమీద్ అనుమతితో బుధవారం గ్రామంలో మూడు ప్రధాన కూడళ్లలో బారికేడ్లను ఏర్పాటుచేశారు. ఆలీంపూర్ బస్టాప్, స్థానిక పాఠశాల ఆవరణ, పెద్దమ్మ గుడి మలుపు వద్ద వీటిని అమర్చారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ ఈ బారికేడ్లను గ్రామానికి విరాళంగా అందించారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో తీసుకున్న ఈ నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, కార్యదర్శి రేవతి, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## వార్డును పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాపక్షం/జనగామటౌన్: వార్డును పరిశుభ్రంగా ఉంచాలని మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి అన్నారు. బుధవారం ఆమె వార్డులో డ్రైనేజీ చెత్త నిల్వలు లేకుండా చూడాలని మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు సూచించారు. అదేవిధంగా బాలాజీనగర్ రెండవ గల్లీలో డ్రైనేజీ కూడుకుపోయి మురికి వాటర్ నిల్వలు ఉంటే వాటిని కౌన్సిలర్ జ్యోతి జేసీపీతో కచ్చా కాలువను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంట సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, కాంగ్రెస్ నాయకులు ఎండీ నజీమా, సీపీఎం శాఖ సెక్రటరీ శశిరేఖ, రిటైర్డ్ ఉపాధ్యాయులు మానపల్లి నరసయ్య, సత్తయ్య, కాలనీవాసి గజ్జల నగేష్‌రెడ్డి, ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** విద్యార్థినులు అపరిచితుల ఫోన్ వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు షీ టీం, భరోసా సంయుక్తంగా పెద్దాపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ గురించి వివరించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు, విద్యార్థినుల భద్రతకు షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరికైనా అసభ్య ప్రవర్తన ఎదురైతే ధైర్యంగా 8712658162కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఫిర్యాదుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అవసరమైతే కౌన్సిలింగ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్కూల్, హాస్టల్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి, ఘటనలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రంజాన్ సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య, పంచాయతీ రాజ్, ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాలు ,సామూహిక నమాజ్ ప్రదేశాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాగునీరు, వీధి దీపాలు, శుభ్రత వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. మసీదుల వద్ద ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత చేయాలని, డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, వీధిలైట్లు పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రార్థనా స్థలాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పటిష్ట బందోబస్తు, పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి డా .కుమార స్వామి, ఆర్డిఓ హరికృష్ణ, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో సరైన క్రీడా మైదానం లేకపోవడంతో యువత అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల చాలా మంది యువకులు చదువుతో పాటు క్రీడల్లో ముందుకు సాగలేకపోతున్నారు. దీనివల్ల కొందరు యువత మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతున్న పరిస్థితి నెలకొంది. చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని యువత అభిప్రాయపడుతు మండలం నుంచి గతంలో అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించినప్పటికీ ప్రస్తుతం సరైన మైదానాలు సౌకర్యాలు లేకపోవడంతో వారు ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై పలుమార్లు ప్రభుత్వ అధికారులను కలిసిన యువత బుధవారం రోజున ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి ని మండలం లోని యువ క్రీడాకారులు కలిసి వినతిపత్రం అందజేశారు. క్షేత్రస్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల యువతకు తగిన అవకాశాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మండల కేంద్రంలో క్రీడా మైదానాన్ని మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శ్రీహరి, యెడ్లపల్లి సాయిరాం, చల్లా రాంకీ, కోలా ఉదయ్, వట్టం నరేందర్, కోలా నరసింహ, జయంత్ నాగేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి




**ప్రజాపక్షం/వాజేడు:** విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఎనిమిది, తొమ్మిది తరగతులు చదివే విద్యార్థులందరికీ ఆన్లైన్లో భౌతిక శాస్త్ర విభాగంలో టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, ఆన్లైన్ పరీక్షలో పాటించాల్సిన నియమాలను గురించి సూచించారు. విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు జిల్లాస్థాయిలో 23 న జరిగే టాలెంట్ టెస్ట్ లో వాజేడు మండలం పేరు నిలబెట్టాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథంతో ముందుకెళ్లాలి హెచ్‌ఎం సోయం ఆనందరావు పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళ్లాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అన్నారు. భవిష్యత్తు అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉందని నూతన ఆవిష్కరణలు సృష్టించి మానవ జీవితాలను సౌకర్యవంతం చేయాలని అన్నారు. అనంతరం టాలెంట్ లో ప్రతిభ కనబరిచిన చిగురు మహేష్, జ్యోతి , లోకేష్ లను మండల విద్యాశాఖ అధికారి తో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ వాజేడు, నాగారం కేజీబీవీ, వాజేడు, ఆశ్రమ పాఠశాల పేరూరు, పెద్ద గొల్లగూడెం, జడ్‌పిహెచ్‌ఎస్ ధర్మవరం పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీ విఓఎ సమస్యను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాలమండల కేందర్ంలో నిగాంధీ వివోఎ సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్ అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. గౌరవ వేతనం రాకుండా ఇబ్బంది పెడుతున్న సీసీపై వెంటనే చర్యలు తీసుకొని వేతనం ఇప్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్ అంబాల చంద్రమౌళి మాదిగ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో డిఆర్డిఎ పీడి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిట్యాల మండల కేంద్రానికి చెందిన గాంధీ వీవోఏ కి ఐదు నెలలుగా గౌరవవేతనం రాక నానా ఇబ్బందులు పడుతున్నదని, తక్షణమే గౌరవ వేతనం ఇప్పించాలని ఇబ్బంది పెడుతున్న సీసీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని వారు కోరారు. తక్షణమే స్పందించిన పీడీ విచారణ జరిపి వివో ఏ కు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల మధుకర్, ఓబి అధ్యక్షురాలు పోచారపు లక్ష్మి, వివో ఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజన గ్రామాల పట్టించుకోని ప్రభుత్వం



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో తాటి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు గొప్ప చంద్రకాంత్ మాట్లాడుతూ, షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన గూడెలు గ్రామాలు ఉన్నప్పటికీ పట్టించుకోని ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఆదివాసి గిరిజన గూడెల గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆదివాసి గిరిజన గ్రామాలలో విద్య వైద్యం మౌలిక సదుపాయాలు అభివృద్ధిని పట్టించుకునే నాదులే లేరు ఆదివాసులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటన్నారు. కానీ ఆదివాసి గ్రామాల అభివృద్ధికై పనిచేసే ప్రభుత్వాలే లేవు గిరిజన గ్రామాలలో ప్రభుత్వం వచ్చిన అప్పటి నుంచి తట్టెడు మట్టి పోసిన దాఖలు లేవు పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా మంజూరైన నిధులు గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇవ్వకుండా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలకు విరుద్ధంగా గ్రామసభలు లేకుండా పెసా గ్రామసభల తీర్మానం లె కుండా గిరిజనేతరులు నివాసం ఉండే కాడ గిరిజనేతరుల గ్రామాల అభివృద్ధి కొరకు పంచాయతీరాజ్ రూ రల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేసినారు. ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ జిల్లా నాయకులు గొప్ప చంద్రకాంత్, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు గోనె గణేష్ పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫోరమ్ ఆఫ్ ఫిసికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో నేడు మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ మంగపేట మండలంలో జెడ్పిహెచ్ఎస్ మంగపేట వేదిక గా జరిగింది. మండలంలోని ఆరు పాఠశాలల నుండి 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 23న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులు ఎండి అసిఫా 9వ తరగతి మంగపేట ఏ కీర్తన 8వ తరగతి కమలాపురం ఎండి సుమయా 9వ తరగతి కమలాపురం విద్యార్థులు ఎంపిక అయినట్లు మండల విద్యాశాఖఅధికారి పొదెం మేనక తెలిపారు.

జడ్పీటీసీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ కి ఎదురు దెబ్బ

# సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్ కాంగ్రెస్‌లోకి చేరిక

**ప్రజాపక్షం/మంగపేట:** హైదరాబాద్ లోని ప్రజా భవన్ లోని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి సినియర్ నాయకులు మంగపేట మండల సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించిగా కాంగ్రెస్ పార్టీ లో సమూచిత స్థానం కల్పిస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడకుల అశోక్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,శేషగిరి పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాను అరికట్టాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలో రోజు రోజుకు అక్రమ ఇసుక రవాణా దందా జోరుగ సాగుతుందని అక్రమ రవాణాపై స్పందించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూన్నారని ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. మండలంలోని రాఘవారెడ్డిపేట గ్రామ చలివాగు నుండి అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని స్పందించే అధికారులే నిమ్మకునిరేత్తినట్లు వ్యవహరం చేస్తున్నారని ఒక పర్మిట్‌తో పదుల సంఖ్యల ఇసుక ట్రిప్పులను అక్రమంగా తరలిస్తున్నారని ఈ దందా ఇలాగే కొనసాగితే భూగర్భ జాలలు అడుగంటి పోయి చలివాగు పరిహర ప్రాంత రైతులకు సాగు నీరు, తాగు నీరుకు ఇబ్బందులు ఎదుర్కుంటారని అన్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా దందాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయాన, డిమాండ్ చేశారు

# నిరుపేద బాలింతకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండలంలోని ప్రగల్లపల్లి గ్రామంలోని పెనుగోని కాలనీ ఉయిక మల్లేశ్వరి అను బాలింత ఇప్పటివరకు ఆరుగురు పిల్లలకు జన్మనిచ్చిన అదృష్టం బాలేక ఐదుగురు పిల్లలను కోల్పోయిందని, మళ్లీ ఆరవ సంతానంగా ఆడపిల్ల జన్మించింది. అయితే ఆ కుటుంబ ఆర్థిక స్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలుసుకున్న అమ్మ స్వచ్ఛంద సంస్థ, చేయూత ఫౌండేషన్ పీర్ల కృష్ణ బాబు, విజయ సూర్య, ఆధ్వర్యంలో మానవతా సహాయంగా సుమారు పదివేల రూపాయలు విలువైన నిత్యవసర సరుకులు బుధవారం ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పూర్ ఎఫ్‌బిఓ సంతోష్ కుమార్, సయ్యద్ బాబు, సుభద్ర, సుజాత, ఉన్నారు.

# ఆజం నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళాలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మండలం ఆజం నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేందర్ం లో వైద్య సేవలు సక్రమంగా అందకపోవడంతో గ్రామస్తులు, రోగులు ఆందోళనకు దిగారు. ఉదయం 10 గంటలు దాటినా కూడా నర్సులు, సిబ్బంది, డాక్టర్లు ఆసుపత్రికి హాజరుకాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు నిరసనగా ఆసుపత్రి గేటుకు తాళాలు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అత్యవసర చికిత్స కోసం వచ్చిన పలువురు రోగులు గంటల తరబడి ఆసుపత్రి బయట వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులతో వచ్చిన కుటుంబాలు ఇబ్బందులు పడినట్లు తెలిపారు. వెంటనే వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో క్రమం తప్పకుండా డాక్టర్లు, నర్సులు హాజరు కావాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సవం

ప్రజాపక్షం/రామాయంపేట:రామాయంపేట మున్సిపల్ పరిధిలోని కోమటిపల్లి అప్పర్ ప్రైమరి పాఠశాల, అక్కన్నపేట బీసీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కోమటిపల్లిలో డిఈవోగా అజయ్, ఎంఈవోగా రాహుల్, హెచ్ఎంగా అఖిల, ఉపాధ్యాయులుగా మధుప్రియ, అర్చన, దివ్య, రాధ, జోగేందర్‌సింగ్, వికాస్, రాము, పవన్, మధువర్ధన్, రాహుల్‌గౌతమ్‌లు వ్యవహరించారు. అక్కన్నపేటలో డిఈవోగా సాత్విక, ఎంఈవోగా రాహుల్, ప్రధానోపాధ్యాయులుగా హర్షవర్ధన్, ఉపాధ్యాయులుగా సమన్విత, ప్రణతి, లాస్య, విగ్నేష్‌లు వ్యవహరించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు స్వయంపాలనలో బాగంగా తమ విదులు సక్రమంగా నిర్వర్తించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు సతీష్‌కుమార్, రమేష్, స్వప్న, భాగ్యవతి, శైలజ, స్వప్న, శ్రీధర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పులి కనబడినట్లు ఫిర్యాదు

ప్రజాపక్షం/సంగారెడి: అర్ధరాత్రి పులి సంచరిస్తున్నట్లుగా తమకు కనబడిందని కంది మండలం కలివేముల గ్రామానికి చెందిన సుదాకర్‌రెడ్డి అనే రైతు ఇంద్రకరణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎస్సై విజయ్ కుమార్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేశారు. బుధవారం అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ దేవిలాల్ సూచనలు మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్, కలివేముల, చర్లగూడెం, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అయితే ఎక్కడా కూడా పులి సంచరించినట్లుగా ఆనవాళ్లు కనబడలేదని ఆయన ప్రజాపక్షంతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందిల్సిన అవసరం లేదని ఏదైనా ఉంటే తమకు సమాచారం అందించాల్సిందిగా ఆయన సూచించారు.

## సురేందర్ మృతదేహానికి అంతిమ సంస్కారం

ప్రజాపక్షం/సంగారెడి : ఒడిశా రాష్ట్రానికి చెందిన సురేందర్ మృతదేహానికి ఎండిఆర్ ఫౌండేషన్ అంతిమ సంస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన 27 ఏళ్ల సురేందర్ బొల్లారం గ్రామంలోని ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అనుకోని ప్రమాదంలో నిన్న అతను మృతి చెందాడు. తల్లి దండ్రులు ఇప్పటికే మరణించడంతో ఉన్న ఒక్క చెల్లెలు పేదరికంలో ఉండటంతో అతని మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లే పరిస్థితి లేకపోయింది. ఈ కష్టసమయంలో స్పందించిన ఎండిఆర్ ఫౌండేషన్ సురేందర్‌ను అనాథగా కాకుండా తన కుటుంబ సభ్యుడిగా భావించి అతనికి సంపూర్ణ గౌరవంతో ఫౌండేషన్ వారు అంత్యక్రియలు నిర్వహించారు. అతని కోసం చుట్టు పక్కల ఉంటున్న టువంటి బొల్లారానికి చెందిన కొంతమంది అంత్యక్రియలు నిర్వహించడం కోసం ఎండిఆర్ ఫౌండేషన్ కు తోడుగా నిలిచారు. ఇది సేవ కాదు.. ఇది ఒక మనిషికి చివరి గౌరవమని ఫౌండేషన్ వారిని కొనియాడారు.

## ప్రత్యేక తరగతుల ద్వారా ఉత్తమ విద్యా ప్రమాణాలు

### కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు



ప్రజాపక్షం/కౌడిపల్లి:బుధవారం కౌడిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ఆహార పదార్థాలను పరిశీలించారు. తరగతి గదులలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిబంధనలు పాటించాలని రుచి సూచితో కూడిన ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలన్నారు.ఈ సంవత్సరం పదవ తరగతి జిల్లాలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెంపొందించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లక్ష్యంగా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కిరణ్, శ్రీనివాస్ సస్పెండ్

ప్రజాపక్షం/కొండాపూర్ : బిఆర్ఎస్ పార్టీ నుండి కిరణ్, శ్రీనివాస్‌లను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదేశాను సారంగా సస్పెండ్ చేసినట్లు మండల బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు ఎం.విఠల్ తెలిపారు. వీరు బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న అనంతసాగర్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బాస్ కిరణ్, పార్టీ నాయకుడు బాస్ శ్రీనివాస్ లను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ తెలిపారు. వీరు కొనసాగుతూ అనంతసాగర్ గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులపై బూతు మాటలు, పరుష పదజాలంతో మాట్లాడుతూ ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడికి అనంతసార్ కు బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో పార్టీ సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆదేశించడంతో కిరణ్, శ్రీనివాస్ లను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని విఠల్ బువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి..



ప్రజాపక్షం/నర్సింహులపేట : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మండల కేంద్రంలో తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య చెప్పరు.త బుధవారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ ఏఇ వంశీకృష్ణతో కలసి వాటర్ పైపు లైన్ లీకేజిలు, మరమ్మతుల పనులను పరిశీలించారు. అలాగే సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగాంగ ఎర్రబచ్చయగూడెం, పిచ్చిరాం తండా, తీర్మా తండాలలో పర్యటించి నీటి వసతులపై తండా, గ్రామస్తులను వివరాలు అడిగితెలుసుకున్నారు. గామాల్లో గ్రామస్తులకు అనువైన సమయాల్లో తాగు నీటిని విడుదల చేయడం ద్వారా నీటి వృథా అరికట్టవచ్చని మిషన్ భగీరథ ఏఇ ఈ సందర్భంగా గ్రామపంచయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాస యాకయ్య పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



ప్రజాపక్షం/టేక్మాల్ : టేక్మాల్ మండల పరిధిలోని గొల్ల గూడెం గ్రామంలో ముత్యాల పోచమ్మ ఆలయ 4వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తడి పోచమ్మ గ్రామ దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బోనాల పండుగ ను అంగరంగ వైభవంగా, పోతురాజుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామ వాసులు భక్తిశ్రద్ధలతో పాడిపంటలు పిల్ల పాపలు చల్లగా ఉండేలా దీవించమ్మా అంటూ వేడుకున్నారు. వార్షికోత్సవ మహోత్సవానికి హాజరైన ప్రజానీకానికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్, ఉప సర్పంచ్ శంకరయ్య, గొల్ల గూడెం వార్డు మెంబర్లు సాదు లింగం, కుర్మ మానెమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా యువత కార్యదర్శి నాయకోటి భాస్కర్, రాములు కిష్టయ్య శివయ్య బీరప్ప సత్యం కిషన్ సాయిలు మల్లేశం, నవీన్ కుమార్, ఎల్లయ్య అంజయ్య, పాపయ్య, బేతయ్య, గ్రామ పెద్దలు ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విపత్తు సమయంలో ధైర్యంగా ఉండాలి

ప్రజాపక్షం/ జనగామ : విపత్తు సమయంలో ధైర్యంగా ఉంటు ప్రజలకు సేవలు అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎన్‌డిఆర్ఎస్ బృందాలను కోరారు. బుధవారం జనగామలోని నెల్లుట్ల చెరువులో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం ఇంఛార్జీ ఇన్స్పెక్టర్ ముఖేష్‌కుమార్ ఎఎస్ఐ మద్దిశెట్టి ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్, జిల్లా మెడికల్ కాలేజీ బృందం, జిల్లా అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వయించారు. ఆకాల వర్షాలు, వరద సందర్భంగా ప్రజల్ని ఎలా అప్రమత్తం చేయాలి, తక్షణమే ఎలా స్పందించాలి, ప్రమాదాల నుండి ఎలా బయటపడాలి అనే అంశాలపై మాక్ డ్రిల్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై వీక్షించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని, వరదల్లో చిక్కుకున్నప్పుడు ఎలా బయట పడాలో తెలుసుకునేందుకు ఈ మాక్ డ్రిల్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. గృహాల్లో గ్యాస్ వాడకం పట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలనేదానిపై అగ్ని మాపక అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్‌డిఒ గోపిరాం, వివిధ శాఖల అధికారులు, లింగాలఘనపురం తహశీల్దార్ రవీందర్, సిజెబిలో జరుగుతున్న ట్రైనింగ్‌లో ఉన్న ఐదు మండలాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ట్రైనీ గ్రూప్ 1 అధికారుల పర్యటన




ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో బుధవారం పర్యటించారు. గ్రామంలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు అందుతున్న వైద్యం గురించి గ్రామ పంచాయతీల పరిపాలన విధానం పొదుపు సంఘాలు ఉపాధి హామీ కూలీల పనితీరు ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు ఏ స్థాయిలో అమలవుతున్నా తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ గ్రూప్ వన్ అధికారులు ముగ్గురు డిఎస్‌పిలు ప్రణీత్, సూర్య తేజ, మౌనిక, ముగ్గురు కమర్షియల్ టాక్స్ అధికారులు సిరివెన్నెల, దివ్య, రాజశేఖర్ రెడ్డి, వీరి వెంబడి ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విఠల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజమౌళి గుప్త

ప్రజాపక్షం/గజ్వేల్:మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్‌ను బుధవారం గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెసిఆర్ కు ఆయన పుష్పగుచ్చం, ఎద్ద బండి మేమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలో కెసిఆర్ మమేకం కావాలని ఆయన ఆకాంక్షించారు.

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/నిజాంపేట్:వెంకటాపూర్‌కే గ్రామానికి చెందిన కడవెర్గు వెంకటస్వామి తండ్రి సత్యనారాయణ, వయస్సు: 41 స॥ కులం: పద్మశాలి, అతను మద్యానికి బానిస అయి, శారీరక వైకల్యంతో పాటు అప్పుడప్పుడు ఫిడ్స్ వ్యాధి తో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చి బయట గదిలో నిద్రపోయాడు. మంగళవారం ఉదయం 6:00 గంటల సమయంలో చూసేసరికి, చీరతో చేసిన ఊయలలో మెడ చిక్కుకుని మృతిచెందిన స్థితిలో కనిపించాడు. మద్యం మత్తులో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని మృతుని తల్లి బుధవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు, మృతుని కి భార్య నమిత, 10 సంవత్సరాల లోపు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు కలరు.

## పాపన్నపేట పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్



ప్రజాపక్షం/పాపన్నపేట:మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో బుధవారం ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్టునిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానం కొడుపాక కు చెందిన అశ్వత్, ద్వితీయ స్థానం నాగ్సన్‌పల్లి కి చెందిన ఎలేందర్, దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎమ్ అంజా గౌడ్ తో పాటు,వివిధ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నర్సింలు, అశోక్ కుమార్, నాగేశ్వరరావు, శివ శంకర్, ప్రవీణ్ కుమార్, యాదయ్య, వేణు గోపాల్ రెడ్డి, నవీన్, శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రఘుపతిగౌడ్ మృతి బిజెపికి తీరని లోటు

రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు

**ప్రజాపక్షం/రామాయంపేట :** బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు, ఝాన్సీలింగాపూర్ మాజీ సర్పంచ్ ఝాలిగామ రఘుపతిగౌడ్ మరణం బిజెపికి తీరనిలోటని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు అవేదన వ్యక్తం చేశారు. బుదవారం రామాయంపేట పట్టణం లోని తన ఇంట్లో రఘుపతిగౌడ్ గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, సంతాపాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి విశిష్ట సేవలు అందించిన వ్యక్తి అకాల మరణం చెందడం బాధించిందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు యాదగిరి, బాల్‌రాజు, రమేష్‌తో పాటు నాయకులు వెల్మల సిద్దరాములు, అవినాష్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, తీగల శ్రీనివాస్‌గౌడ్, చింతల శేఖర్, మంగలి ప్రభాకర్‌తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో బుధవారం ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యా కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు శాస్త్రీయ అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టారు. అలాగే పాఠశాలకు దూర ప్రాంతాల నుంచి ప్రయాణం చేసి వచ్చే విద్యార్థులకు సైకిళ్లను గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలను ఉత్సాహంగా పాల్గొనగా, విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని సర్పంచ్ పేర్కొన్నారు. విద్యారినిల చదువుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆడపిల్లలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు

సర్పంచ్ విజయ వెంకటరాంరెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో పుట్టిన ప్రతీ ఆడపిల్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు తప్పకుండా అందజేస్తామని సర్పంచ్ చింతల విజయవెంకట రాంరెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇటీవలే జన్మించిన తలారి నర్సింహులు మౌనిక దంపతుల కూతురుకు రూ. 5వేలు, బేగరి సంతోష నందకిషోర్‌ల కూతురుకు రూ.5వేలు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా కొంత అండగా నిలబడాలనే సదుద్దేశ్యంతో పుట్టబోయే ప్రతీ ఆడపిల్లకు తప్పకుండా ఆర్థికసాయం అందజేస్తామన్నారు. గ్రామస్థులకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు భూమలింగం, ఉప్పరి సంతోష్ కుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల జాతర ఆదాయం రూ.87.56 లక్షలు

హుండీ ద్వారా రూ.39.87 లక్షలు

గత ఏడాది కంటే రూ.26.6 లక్షలు అదనం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల మహాశివరాత్రి జాతరతో పాటు. 19 రోజుల హుండీ ఆదాయం కలిపి మొత్తం 87 లక్షల 56వేల 268 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఏడుపాయల ఆలయ ఇఒ వీరేశం, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ వెల్లడించారు. బుధవారం దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో శ్రీ వెంకట అన్నమయ్య చారి సేవా ట్రస్ట్ సభ్యులచే గోకుల్ షెడ్‌లో హుండీ లెక్కింపు జరిగింది. 19 రోజుల హుండీ లెక్కించగా 32 గ్రాముల మిశ్రమ బంగారం, 730 గ్రాముల మిశ్రమ వెండితో పాటు 39 లక్షల 87 వేల 178 రూపాయల నగదు రూపకంగా వచ్చాయి. మహా జాతరలో లడ్డు ప్రసాదం, విక్రయించగా 22 లక్షల 48 వేల 640. పులిహోర విక్రయానికి 10 లక్షల 25 వేల 630, వంద రూపాయల స్పెషల్ టికెట్ దర్శనానికి 10 లక్షల తొమ్మిది వేల 600 రూపాయలు, 20 రూపాయల స్పెషల్ టికెట్ దర్శనానికి మూడు లక్షల 59 వేల 420 రూపాయలు ఆదాయం రాగా, ఒడిబియ్యానికి 69 వేల రెండు వందల రూపాయలు, కేశఖండనానికి 56, వేల 600 రూపాయలు. వచ్చినట్లు వారు వెల్లడించారు. గత ఏడాది 16 రోజుల హుండీ 24 లక్షల 56 వేల 277 రూపాయల ఆదాయం కలుపుకొని 61 లక్షల 50 వేల 237 రూపాయలు ఆదాయం రాగా ఈ ఏడాది 19 రోజుల హుండి కలుపుకోని 26 లక్షల 6వేల 31 రూపాయలు ఆదాయం అధికంగా వచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి జడ్‌పిహెచ్‌ఎస్ తీగలవేణి పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి సిఎం కప్ 2026 పోటీల్లో జడ్పిహెచ్ఎస్ తీగలవేణి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఖోఖో విభాగంలో 7వ తరగతి విద్యార్థిని జాటోత్ సౌజన్య ప్రతిభతో నిలిచి ఈనెల 20 నుంచి 23 వరకు నల్గొండలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు 9వ తరగతి విద్యార్థి పూనెం శశికుమార్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని అండర్ 16 విభాగంలో 80 మీటర్ల హర్డిల్స్‌లో ప్రతిభ కనబర్చి ఈనెల 20నుంచి 23 వరకు జెఎన్ఎస్ హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎ ఫారూఖ్, జి రాణి (పిడి)తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వెన్నం కుటుంబానికి వేం నరేందర్ రెడ్డి పరామర్శ

రాఘువేందర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** బిగ్ టివి చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి , టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి, రాష్ట్ర సవిదాన్ కమిటీ సభ్యుడు వెన్నం శ్రీకాంత్ రెడ్డి తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఈనెల 11న మృతిచెందగా బుధవారం సిఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి పరామర్శించారు. స్వర్గీయ వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారికుటుంబాన్ని పరామర్శించారు. వ్యవసాయం పట్ల మక్కువతో చివరి వరకు సొంత గ్రామంలోనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ రాం చంద్రు నాయక్, మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ ఉమా మురళీ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, వేజ్ బోర్డు మాజీ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**ప్రజాపక్షం/ములుగు :** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో జవహర్‌నగర్ వాలీబాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 క్రీడలను ఆదివారం నిర్వహించారు. ఈ క్రీడలకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ క్రీడలను ప్రారంభించి, క్రీడాకారులతో వాలీబాల్ ఆడారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ఆయన నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడల చీఫ్ ఆర్గనైజర్ కిరణ్, హతీష్, మనోజ్, భాస్కర్, రవికుమార్, కార్తీక్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ వద్దే బస్సులు ఆగాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా చౌరస్తాలో అస్తవ్యస్తంగా బస్సులు ఆగకుండా క్రమబద్ధంగా బస్సు షెల్టర్‌ల వద్దే ఆగేలా చర్యలు ప్రారంభించారు ఎస్ఐ తాజుద్దీన్. ఇటీవలి కాలంలో పస్రా చౌరస్తా వద్ద ఎక్కడ పడితే అక్కడ బస్సులు ఆగడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో పాటు ప్రయాణికులు రోడ్డు మధ్యలో నిలబడి ఎక్కడం దిగడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరిగాయి.ఈ పరిస్థితిని గమనించిన ఎస్ఐ తాజుద్దీన్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం నిర్మించిన బస్సు షెల్టర్‌లు ఖాళీగా ఉండటం ప్రయాణికులు ఎండలో వర్షంలో ఇబ్బందులు పడటం సరికాదు ఇకపై బస్సులు తప్పనిసరిగా షెల్టర్‌ల దగ్గరే ఆగాలి అని ఎస్ఐ స్పష్టం చేసినట్లు సమాచారం. పోలీసులు డ్రైవర్లు కండక్టర్లకు అవగాహన కల్పించారు

## తాళిబొట్టు, వివాహ దుస్తులు అందజేసిన కౌన్సిలర్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ మండలం కోల్గూరు గ్రామానికి చెందిన నిరుపేద పురం నర్సింలు కూతురు కావ్య వివాహ నిమిత్తం బుధవారం గజ్వేల్ మున్సిపల్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ గుప్త పుస్తెమెట్టెలు, వివాహ దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌడుగు జ్యోతి స్వామి, గజ్వేల్ మండల బిసిసెల్ అధ్యక్షుడు పురం ఆంజనేయులు, నేతలు పురం గణేష్, బొండ్ల సాకేత్, మంద బాల్ రాజు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## భౌతిక, రసాయన శాస్త్రంలో ప్రతిభ పరీక్ష



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల స్థాయిలో భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభ పరీక్షను ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని నిజాంపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండి మహేందర్ తెలిపారు. ఈ ప్రతిభ పరీక్షలో రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి ధనేష్ ప్రథమ స్థానం, నార్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీవర్షిని రెండవ స్థానం, రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి యశ్వంత్ కుమార్ మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించడంతోపాటు గైడ్ టీచర్లు అర్జున్, నాగలక్ష్మి సేవలను ఫోరం ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు రామ్మోహన్, ప్రదీప్ కుమార్, సంతోష్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/టేక్మాల్ :** దాదాయపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ గౌడ్ గారి తల్లి అంజమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని సర్పంచ్ నర్సింగరావు తన ఉదార స్వభావాన్ని చాటుకుంటూ ఆయన కుటుంబానికి దాన సంస్కారాల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో కూడా ఆయన అంజమ్మ అనారోగ్యం బారిన పడదంతో, విషయం తెలుసుకున్న నర్సింగ్ రావు ఆమె కుటుంబానికి 50వేల రూపాయలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందివ్వడం జరిగింది. గ్రామంలో ఎవరైనా చనిపోతే తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటున్నానని, తాను అందుబాటులో లేకుంటే, నర్సింగ్ రావు దేశ్ పాండే యువసేన వారిచే అందివ్వడం జరుగుతుందని చెప్పారు.

## ఉపాధిహామీ పనులు ప్రారంభం..



**ప్రజాపక్షం/నర్సింహులపేట :** నర్సింహులపేట మండల కేంద్రంలో బుధవారం ఉపాధిహామీ పనులను సర్పంచ్ పెదమాముల యాకయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిహామీ పనులను కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఒకవేళ ఉపాధిహామీ కార్డు లేకపోతే సంబంధిత కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కాస యాకయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సావిత్రి , కారోబార్ రమేష్ పాల్గొన్నారు.

# సమష్టి సహకారంతో జాతర సక్సెస్

## తప్పిపోయిన 31 మంది పిల్లల్ని అప్పగింత

ప్రజాపక్షం/పాపన్నపేట:అమ్మ దుర్గమ్మ వెళ్ళొస్తాం. మళ్లీ శివరాత్రి జాతర వరకు మమ్మల్ని చల్లగా చూడమ్మా మళ్లీ ఏడాదికి వస్తాం అంటూ ఏడుపాయల జాతరకు వచ్చిన భక్తులు మంగళవారం రాత్రి రథోత్సవ ముగిసిన తర్వాత తిరు గు ప్రయాణమయ్యారు. అమ్మవారి క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలలో మూడు రోజులపాటు జరిగిన మహా జాతరలో సుమారు 15 లక్షల మంది భక్తులు అమ్మవారి క్షేత్రానికి చేరుకొని బోనాలు తలనీలాలు ఒడిబియ్యంతో పాటు వివిధ మొక్కులు అమ్మవారికి చెల్లించుకున్నారు. ఒళ్ళును పులకరించి, ప్రకృతి తో పాటు కమనీయమైన అందాలను, జాతర బండ్లు ,రథోత్సవం ఊరేగింపు ను భక్తులు తిలకించారు. జాతర ముగిసిన తర్వాత నెమ్మదిగా భక్తులు తగ్గుముఖం పట్టారు. జాతరకు వచ్చిన భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేసినందుకు ఆలయ ఈవో వీరేశం. మెదక్ జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**పోలీసుల పనితీరు భేష్**

ఎడుపాయల జాతరకు జిల్లాల్లోని వివిధ రకాల శాఖల



అధికారులు విధులు నిర్వహించినప్పటికీ పోలీసులు నిర్వచించిన విధులు బేస్ అని భక్తులు అంటున్నారు. విఐపి ల నుండి సామాన్య భక్తుల వరకు ట్రాఫిక్ అంతరాయంతోపాటు జాతర బండ్లు, రథోత్సవం ఊరేగింపు లాంటి కార్యక్రమాలను ఇతరులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు విధులు నిర్వహించారు. జాతరల్లో 900 మంది పోలీసులు విడుదలవారీగా జిల్లా ఎస్పీ శ్రీనివాసురావు, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ జార్జ్, స్థానిక ఎస్సై ఎస్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విధులు నిర్వహించి భక్తులకు సహకారాలు అందజేశారు. ముఖ్యంగా జాతర తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను పోలీస్ క్యాంప్ కార్యాలయం తరలించి 31మందిని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.

**ఏడుపాయలు ఏరులై పారిన మద్యం పట్టించుకోని ఎక్సైజ్ శాఖ**

ఏడుపాయల మహాశివరాత్రి జాతరలో మద్యం ఏరులై పారినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఏడుపాయల క్షేత్రంలో ఉన్న హోటల్లు, టెంట్ హౌజ్ లో కూల్ డ్రింక్స్ దుకాణాలలో బహిరంగంగానే మద్యం విక్రయాలు జోరుగా సా గాయి. ఎక్సైజ్ అధికారులు జాతరలో విధులు నిర్వహి ంచినప్పటికీ మద్యం అమ్మకాలను కంట్రోల్ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. మద్యం ప్రియులు జోరుగా మందు సేవించి జాతరలో చేదురు మధుర సంఘటనలు చేసిన వారికి పోలీసులు గట్టిగా నివారిం చగలిగారు. దీనితో నీటి రోడ్డు ప్రమాదాలు పోలీసులు ఆపగలిగారు. ఇప్పటికైనా ఏడుపాయల క్షేత్రంలో మద్యం అమ్మకాలను నిలిపివేయాలని కోరుతున్నారు.

# హైస్కూల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్..



ప్రజాపక్షం/నర్సింహులపేట:మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులు బుధవారం .జిల్లా కేంద్రంలో జరిగిన ఇండస్ట్రీయల్ టూర్‌లో పాల్గొన్నారు.మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని టాటా అడ్వాన్స్ టెక్నాలాజీ సెంటర్‌లో ఇంచార్జి ప్రిన్స్‌పాల్ విద్యార్థులకు ఆటోమోటివ్ పరికరాలు ఏవిధంగా పని చేస్తాయి,వాటిని ఎలా ఉపయోగించాలనే విషయాలను వివరించారు.ఇలాంటి ఇండస్ట్రీయల్ టూర్‌ల వల్ల విద్యార్థులో సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపడుతుందని ఎంఈవో రామ్మోహన్ పేర్కొన్నారు.కార్యక్రమంలో టీచర్లు ఎల్లారెడ్డి,వరకుమార్,సమరాజు,రవి,ప్రియాంక పాల్గొన్నారు.

# 765 డిజి జాతీయ రహదారి భూసేకరణకు నిదులు విడుదల

ప్రజాపక్షం/రామాయంపేట:జాతీయ రహదారి 765డిజిలో రామాయంపేట పట్టణంలో భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నిదులు విడుదల చేసింది. భూములు కోల్పోతున్న వారి కోసం 19కోట్ల 4లక్షల 14వేల 853 రూపాయలు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. రైతుల నుండి బ్యాంకు వివరాలు, ఆదార్, పాన్, యాజమాన్య ధృవ పత్రం, పట్టాదారు పాసుపుస్తకాలు సేకరించి భూమిరాశి పోర్టర్ ద్వారా చెల్లింపులు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. తద్వారా జాతీయ రహదారుల ప్రాదికార సంస్థ రామాయంపేట మండలం, మరియు పట్టణం నుండి భూమిని స్వాదీనం చేసుకోవడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

# మల్కాపూర్‌లో నూతన రైతు మార్కెట్ ప్రారంభం

ప్రజాపక్షం/కొండాపూర్: కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో నూతన రైతు మార్కెట్‌ను టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో పండించిన కూరగాయలను నేరుగా ఈ మార్కెట్‌లో విక్రయించుకోవచ్చని తెలిపారు. దళారులకు అమ్మి నష్టపోవద్దని రైతులకు సూచించారు. అలాగే మల్కాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు ఈ మార్కెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ,రైతుల వద్ద నుంచి నేరుగా తాజా కూరగాయలు అందుబాటులో లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, మాజీ ఎంపిటిసి నరసింహా రెడ్డి, మల్కాపూర్, సర్పంచ్ అనిల్, ఉపసర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యులు పలు గ్రామాల సర్పంచులు ,ఉపసర్పంచులు రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సహజ వ్యవసాయంపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/గూడూరు:గూడూరు మండలం భూపతిపేట రైతు వేదికలో భుధవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం జాతీయ సహజ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం పాముఖ్యతను వివరించారు. భూమి యొక్క సహజ గుణాలను కాపాడు కుంటు రసాయన ఎరువులు పేరుగు మందుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా తక్కువ పెట్టుబడితో స్థిరమైన వ్యవసాయాన్ని సాధించవచ్చని ఆయన అన్నారు.గ్రామంలోనే సహజ ఎరువులు కాషాయాలు తయారు చేసుకోవడం వల్ల పంటల నాణ్యత పెరగడమే కాకుండా భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే సేంద్రియ ఎరువుల తయారీలో మహిళా సంఘాలకు




ఉపాది అవకాశాలు కల్పించే దిశగా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో భూపతిపేట గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి అలెఖ్య గ్రామ సర్పంచ్ భూక్య హేమ్లనాయక్ ఉపసర్పంచ్ వెంకన్న ఆవుల అశోక్ మంజుల యాకయ్య భూక్య పల్లవి యశోద దీపిక తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచేందుకు కృషి చేస్తాం




ప్రజాపక్షం/సంగారెడి:మున్సిఫల్ కార్మికులకు వేతనాలు పెంచేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ నారాయణ ఖేడ్ కార్మికులకు వేతనాలు పెంచడానికి సిద్దంగా ఉన్నామన్నారు. నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది లేకుండా కార్మికులు చూడాలన్నారు. కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. వేతనాలు పేంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్మికులు నూతన చైర్మన్‌ను కౌన్సిలర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్, శేట్కర్, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి మున్సిపల్ శానిటైజర్ శ్రీనివాస్ కార్మికులు చంద్రకళ, శకుంతల ,సుశీల, యేసు, సిద్దమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

పోతినేని సుదర్శన్ రావు

తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు

ప్రజాపక్షం/గోవిందరావుపేట:పసరలో తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ సమావేశం ఎండి గఫూర్ పాషా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో రైతులు 14 నెలల పాటు పెద్దన ఎత్తున ఆందోళన చేసి 750మంది ప్రాణాలర్పించి నల్ల చట్టాకు వ్యతిరేకంగా పోరాట నిర్వహించి విజయం సాధించారు కానీ నేడు కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే చర్యలను చేపట్టింది భారతదేశంలోకి విదేశి వ్యవసాయ ఉత్పత్తులు 500బిలియన్ డాలర్ల విలువ చేసే అనగా 45 లక్షల కోట్ల రూపాయల విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు మార్గాన్ని సులభతరం చేసింది కానీ ప్రధానమంత్రి మాట్లాగుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయమని చెబుతూనే వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే చట్టాలను రూపకల్పన చేస్తున్నాడు దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతుల సమీకరించి ఆందోళన ను ఉధృత చేయాలి నూతన విత్తన చట్టం పేరిట 2025 విత్తన బిల్లులు తెచ్చి విదేశీ విత్తనాల ద్వారా రైతులు నష్టపోతే రైతులు ప్రభుత్వాన్ని అడిగే హక్కు లేకుండా ఈ చట్టం ఉన్నది అంతేకాకుండా నూతన విద్యుత్ సవరణ చట్టం పేరిట గతంలో విద్యుత్ జనరేషన్ లో మాత్రమే ప్రైవేట్



కంపెనీలు అనుమతి ఉండేవి కానీ నేడు పంపిణీ రంగంలో కూడా ప్రైవేట్ కంపెనీలకు ముఖ్యంగా ఆదానికి అప్పజెప్పడానికి ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం తెచ్చింది ఈ చట్టం వలన ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యుత్ రైతుకు ఇచ్చే మోటర్లకు ఇచ్చే ఉచిత కరెంటు కూడా రద్దయిపోయి స్మార్ట్ మీటర్లు పెట్టి రైతులను నష్టపరిచే చట్టాలను కేంద్ర ప్రభుత్వం తెస్తున్నది రాష్ట్ర పరిధిలో ఉన్న విత్తన చట్టం విద్యుత్ సవరణ చట్టం ఈ రెండు చట్టాలను కేంద్రము తన గుప్పిట్లో పెట్టుకొని రాష్ట్రాలకు అధికారం లేకుండా ఈ చర్యలకు పాల్పడుతున్నదని పెర్కొన్నారు దీనికి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి గుండు రామస్వామి తీగల ఆదిరెడ్డి యాకుబ్ చంద్రశేఖర్ క్యాతం సూర్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# శివారులో రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/గూడూరు:మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం ఘూర రోడ్డు ప్రమాధం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పోడుగు సరసయ్య(60)తండ్రి రామయ్య జగన్నాయకులగూడెంలో నివసిస్తున్న తన కూతురిని కలిసేందుకు వెళ్తుండగా గూడూరు నుంచి మహబూబాబాద్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కంబాలపల్లి గ్రామానికి చెందిన పెద్ద మాముల నాగరాజు (33)తండ్రి శ్రీహరి తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వస్తున్న నరసయ్య ద్విచక్ర వాహనాన్ని ఢీకోట్టాడు ఈ ప్రమాదంలో నరసయ్యకు తీవ్ర గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుమార్తై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు.

# కళ్లకు వెలుగు... ప్రజలకు ఆశ!

ప్రజాపక్షం/ములుగు:ములుగు ప్రజలకు మరోసారి సేవా కార్యక్రమం రూపంలో వెలుగునిచ్చే ప్రయత్నం ప్రారంభమైంది. భారత రాష్ట్ర సమితి ములుగు నియోజకవర్గ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 25వ విడత ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఈ నెల 20వ తేదీ నిర్వహించనున్నారు. ఇప్పటికే 24 విడతలుగా విజయవంతంగా నిర్వహించిన ఈ శిభిరం ద్వారా వేల మంది పేద, మధ్య తరగతి ప్రజలకు కంటి చూపు, సమస్యల నుండి ఉపశమనం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. 25వ విడతలో భాగంగా నిర్వహించనున్న ఈ శిభిరంలో పూర్తి స్థాయి కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, బిపి, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. కంటి లోపం గుర్తించిన వారికి అవసరమైన చికిత్సతో పాటు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన వారికి మందులు, అవసరమైన సలహాలు కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ కంటి చూపు కోల్పోతే మనిషి జీవితమే చీకటిలోకి వెళ్ళినట్లు, చాలా మంది చిన్న సమస్యను పట్టించుకోకపోవడం వలన పెద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరూ కూడా కంటి సమస్యలతో బాధపడకుండా, ప్రతి ఒక్కరూ స్వతంత్రంగా జీవించాలనే లక్ష్యంతోనే ఈ శిభిరాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వృద్దులు ఈ శిభిరానికి అధిక సంఖ్యలో హాజరై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/రామగిరి : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, సేవా అధ్యక్షురాలు తిరుమల మధుసూదన్ అన్నారు. బుధవారం రత్నాపూర్ గ్రామంలో జ్యూట్ బ్యాగ్ శిక్షణా తరగతులను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, సేవా అధ్యక్షురాలు తిరుమల మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసమే జ్యూట్ బ్యాగుల తయారీ అని, కావున ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి అరుణ, సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేయండి



మేయర్‌కు బిజెపి మైనార్టీ మోర్చా నేతల వినతి

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ : రాబోయే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ బుధవారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు బిజెపిమ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బషీరుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సిద్దిక్‌లు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్‌లోని మసీద్ పరిసర ప్రాంతాలు, మైనార్టీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. రమజాన్ సందర్భంగా మసీదుల వద్ద సరైన వీధి దీపాలు, పరిశుభ్రత, ఇఫ్తార్ అనంతరం చెత్త తొలగింపు, తగినంత నీటి సరఫరా, సెహరీ సమయాల్లో హోటళ్లను ఆలస్యంగా నిర్వహించేందుకు అనుమతి, తరావీహ్ నమాజ్ సమయంలో అవసరమైతే తాత్కాలిక రహదారి మూసివేతలు, భద్రతా ఏర్పాట్లు పెంపు, దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజ్ మరమ్మతులు చేయాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసం శాంతియుత వాతావరణంలో జరగడానికి మున్సిపల్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్‌కు ఘన సన్మానం



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సూదాటి రవీందర్ రావును 1989–1990 బ్యాచ్‌కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం రాత్ పల్లి పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా సహచర మిత్రులు మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నిక కావడం గర్వ కారణం అని అన్నారు. అనంతరం సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ గత 36 సంవత్సరాల కింద విడిపోయి వివిధ హోదాలతో ఉన్న వారు మళ్లీ అందరూ ఒకచోట కలుసుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో తమ పదవ తరగతి మిత్రులందరికీ ఎలాంటి సహాయ సహకారాలు అందజేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సహచార మిత్రులందరు ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/ముత్తారం : మండలంలోని జిల్లెల్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గద్దం రాజేశం, ఉప సర్పంచ్ జన్నె శ్రీవాణి ప్రవీణ్, పి ఆర్ ఐ ఏఈ జగదీష్ ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గద్దం గట్టయ్య, చిగురు పోచయ్య, రుద్రవేణ, రేవతి, శంకర్, సిద్ద సమ్మయ్య, అనవేన తిరుమల సాయి కుమార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఈఓ అశోక్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు రవి, ఉదయ్ కిరణ్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ శివాజీ, ఎంఈఓ రాజాగంగారాం, ఆర్ఐ ప్రమోద్ ఉన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరుపై నిరంతరం నిఘా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యల వంటి సామాజిక అరిష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యారోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియతో పాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్‌వోలు నాందేవ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, లింగారెడ్డి, శ్రీనివాస్, కాంతారావు, పద్మ, సుమన్, జిల్లాలోని గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డికి బిఆర్ఎస్ సన్మానం



ప్రజాపక్షం/చొప్పదండి : మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి 7వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన కొత్త సుమలత గంగారెడ్డిని బుధవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంగా పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాచర్ల సౌజన్య, వినయ్ కుమార్, నలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, యండి అజ్జు, మంద నర్సయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, సీపెల్లి గంగయ్య, యండి జహీరొద్దీన్, కొక్కుల రామ్మోహన్, గుండేటి రాజా రమేష్, బీసవేని రాజశేఖర్ గౌడ్, ముద్దం కుమార్, చొక్కల్ల తిరుపతి, బైర కన్నా, సత్తు నర్సయ్య, చంద్రయ్య, పట్టణ ప్రజలున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట్ గ్రామంలో బుధవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF) లో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత దాని వలన కలిగే ప్రయోజనాలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్, మండల వ్యవసాయ అధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి హారికతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన సమష్టి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్‌పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకం తదితర అంశాల్లో జనవరి 2025 నుండి జిల్లాలో ఇప్పటి వరకు 37 కేసులు నమోదు చేశామని అన్నారు. 87 మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. జిల్లాలో 42 కిలోల 225 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డి అడిక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్, మొహసిన పర్వీన్, బొరెడ్డి అయోధ్య రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం గోదావరిఖనిలోని సింగరేణి ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. స్టేట్ కో కన్వీనర్ సోమ వెంకటేశ్వర్లు, మహిళా స్టేట్ కోకన్వీనర్ ఎస్.లక్ష్మి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెద్దపల్లి జిల్లా, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలు తీరులో ఎదురవుతున్న తీవ్ర ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమాచార కమిషనర్లకు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల వివరాల బోర్డులు లేకపోవడం, 30 రోజుల గడువులోగా సమాచారం ఇవ్వకపోవడం, అప్పీళ్లు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, రికార్డులను డిజిటలైజేషన్ చేయాలని, సెక్షన్ 4 కింద స్వచ్ఛంద ప్రకటనలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జంగచక్రధర్ రెడ్డి, కో కన్వీనర్ ఆరెల్లి మల్లేష్, ఎం.రాజేశం, ఎస్.నాగేశ్వర్, జి.సురేష్, ఎండి.తాజుద్దీన్ బాబా, జి.చిరంజీవి, జి.చంద్రమౌళి, పి.రాజ్ కుమార్, ఓల్లే తిరుపతి కె.గుణకరం తదితరులున్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బహిరంగ వేలం



ప్రజాపక్షం/ఇల్లందకుంట : ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బుధవారం రోజున, కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు వేలం, కొబ్బరిముక్కలు పోగు చేసుకొను హక్కు వేలం సదరు దేవస్థానంలో నిర్వహించారు. ఇట్టి వేలంలో కొబ్బరికాయలు పూజ సామాగ్రి సంవత్సరం పాటు అమ్ముకొను హక్కు వేలం గోరంటల, వరలక్ష్మి అక్షరాల, తొమ్మిది లక్షల డెబ్బై వేయిల ఒక్క వంద పదహారు రూపాయలు గాను వేలం పాట దక్కించుకున్నారు. కొబ్బరిముక్కలు పోగు చేసుకోను హక్కు వేలం సంవత్సరం పాటు బోయిని, సంపత్ అక్షరాల నాలుగు లక్షల యాభై ఆరువేయిల ఏడు వందల రూపాయలు గాను వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ రా పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ కార్య నిర్వహణాధికారి సుధాకర్, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు, పరమేష్, రామ్ రెడ్డి, నారాయణరెడ్డి, కిరణ్, మధుకర్ రెడ్డి, కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చిరంజీవి, నగేష్, శ్రీనివాస్ ఆలయ సిబ్బంది తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.